నేటి దినపత్రిక
ఉత్తరాంధ్ర
సూర్య
శనివారం 9-12-2023 పేజీలు 7
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



# నేవీ విన్యాసాలు అదుర్స్



**విశాఖపట్నం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్ :**నేవీ విన్యాసాలు అదరగొట్టాయి. విశాఖ సాగర తీరంలో శుక్రవారం సాయంత్రం చేసిన నేవీ విన్యాసాలు చూపరులను అమితంగా ఆకట్టుకున్నాయి. హెలీకాప్టర్ల విన్యాసాలు, నింగి నుంచి దూసుకుపోయే రాకెట్లు, యుద్ధ విమానాలు, యుద్ధ నౌకల విన్యాసాలు అలరించాయి. ఆదివారం జరుగనున్న నేవీ డే సందర్భంగా శుక్రవారం నేవీ రిహార్సల్స్ చేశారు. ఈ రిహార్సల్స్‌ను చూసేందుకు నగరానికి చెందిన ప్రజలు పెద్ద ఎత్తున బీచ్‌కు చేరుకున్నారు. రంగు రంగుల బాణా సంచాలతో మొదలైన విన్యాసాలు అనుక్షణం ఉత్కంఠభరితంగా సాగాయి. అక్రమంగా సముద్ర జలాల్లోకి చొరబడ్డ విదేశీయులను ఎలా పట్టుకుంటారో...వారిని విమానాలు, నౌకలతో ఎలా వెంటాడతారో చూపెట్టే విన్యాసం అమితంగా ఆకట్టుకున్నాయి. నింగి నుంచి నేలపైకి దూకుతూ భారత్ జెండాను రెపరెపలాడిస్తూ దిగడాన్ని పెద్ద ఎత్తున స్వాగతించారు.

# వైభవంగా కొండగుడి మేరీమాత పండుగ

## దర్శించుకున్న వేలాది మంది భక్తులు
## అమలోద్భవి మాతకు ప్రత్యేక పూజలు



# సంక్షేమ సారథి జగనే మళ్లీ సీఎం కావాలి

### - మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్



**నరసన్నపేట డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** పం చాయతీ దేశవానిపేట సచివాలయం పరిధి లో శుక్రవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగనే ఎందుకు కావా లంటే అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమం త్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్. ఈసందర్భంగా దేశవానిపేట లో వైఎస్ఆర్సిపి పార్టీ జెండాను ఎగురవేశారు. అలాగే సచివాలయం పరిధిలో లబ్ధిదారులకు అందుతున్న సంక్షేమ పథకాల వివ రాల బోర్డును ఆవిష్కరించారు. సంక్షేమ రథసా రథైనా జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి మళ్లీ సీఎం కావాలని, ప్రజలందరూ ఎదురు చూస్తున్నారని ప్రజా అభిమానాన్నిచూరగొన్న జననేత జగన్ కు అందరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ రామారావు, యూత్ కమిటీ కన్వీనర్ బుద్దల రాజశేఖర్, పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు అప్పన్న, జెసీఎస్ కన్వీనర్ మిగతా 2లో

### పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు

# ఆటోమెటిక్ మెకానిజం అవసరం

### ప్రమాదాల అప్రమత్తతపై సమీప గ్రామాల్లో అవగాహన
### ప్రతి కంపెనీ పరిధిలో తప్పకుండా మాక్ డ్రిల్ నిర్వహించాలి
### సమన్వయ కమిటీ సమావేశంలో జేసీ విశ్వనాథన్



**విశాఖపట్నం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** :పరిశ్రమల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ పేర్కొన్నారు. ఆయా కం పెనీల పరిధిలో ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ మాక్ డ్రిల్స్ తప్పకుండా నిర్వహించాలని వివిధ కంపెనీల ప్రతినిధులు, సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం పరిశ్రమల్లో ప్రమాదాల నివారణ-సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. పరిశ్రమల సేఫ్టీ కమిటీలను నియమించుకోవాలన్నారు. అత్యవసర సమయంలో తక్షణమే స్పందించే విధంగా ఎమర్జెన్సీ రెస్పాన్స్ బృందాలను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. ఆయా కంపెనీల్లో చేపడుతున్న భద్రతా చర్యలకు, మాక్ డ్రిల్స్ కి సంబంధించిన నివేదికలు సమర్పించాలన్నారు. క్రమం తప్పకుండా సేఫ్టీ ఆడిట్లు నిర్వహించాలని, కంపెనీలు మిగతా 2లో

### తప్పుల తడకలతో

# గ్రూప్ 2 జాబ్ ప్రకటన ఇస్తారా...!

### మెగా డీఎస్సీ ఊసేలేదు...ఎన్నికల్లో నిరుద్యోగులను ముంచేయడానికేనా-టీడీపీ ఎమ్మెల్సీ చిరంజీవిరావు



**విశాఖపట్నం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్ :** మరి కొద్ది నెలల్లోనే ఎన్నికలున్నాయనగా ఇప్పుడు గ్రూపు 2 ప్రకటనతో నిరుద్యోగులను మోసం చేస్తారా అని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు ప్రశ్నించారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులను జగన్ మోసం చేస్తున్నారనన్నారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ఆయన మాట తప్పారని, ఎన్నికలకు 3 నెలల ముందు గ్రూప్ 2 నోటిఫికేషన్ ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికల్లో విద్యార్థులు ఎలా చదువుకుంటారని నిలదీశారు. ఎన్నికలకు 6 నెలల ముందు నోటిఫికేషన్లు , శంకుస్థాపన చేస్తే మిగతా 2లో

# మత్స్యకారులకు కొత్త బోట్లు కొనిస్తాం..!

### మా తర్వాతే...కుంభ కర్ణుడు లేచాడు..!
### మత్స్యకారులకు చెక్‌ల పంపిణీలో టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

విశాఖపట్నం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్ :మత్స్యకారులకు ఎల్లప్పుడూ అండగా ఉండేది టీడీపీయేనని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె. అచ్చెన్నాయుడు అన్నారు. విశాఖ ఫిషింగ్ హార్బర్ అగ్నిప్రమాద ఘటనలో మత్స్యకారులకు చెక్‌ల పంపిణీ సందర్భంగా శుక్రవారం సాయంత్రం కలిసిన మీడియాతో పలు ఆసక్తి కర వ్యాఖ్యలు చేశారు. అగ్ని ప్రమాద ఘటన దురదృష్టకరమన్నారు. తాము “అధికారంలో ఉన్నా లేకపోయినా.. మత్స్యకారులను ఎప్పుడూ ఆదుకునేది టీడీపీయేనన్నారు. బోట్లు కాలిపోయిన వారికి లక్ష రూపాయలు, పాక్షికంగా బోట్లు కాలిపోయిన వారికి రూ.50 వేలు ఇస్తున్నామన్నారు. ఈ సంఘటనలో జీవనోపాధి కోల్పోయిన బాధితులను ఆదుకుంటున్నామని చెప్పారు. మత్స్యకారులను అన్ని విధాలుగా ఆదుకోవడంలో వైసీపీ సర్కార్ విఫలం అయిందన్నారు. టీడీపీ స్పందించిన తర్వాతే ఈ కుంభకర్ణుడు స్పందించాడు. తుపాన్ భాదితులను చంద్రబాబు పరామర్శిస్తుంటే.. జగన్ మిగతా 2లో

# విద్యుత్ సిబ్బంది బదిలీల్లో పారదర్శకత పాటించాలి

### -1104 యూనియన్ సభ్యులు డిమాండ్
### -ససేమీరా అన్న ఈఈ వివి కిషోర్
### -వార్త సేకరణకు వెళ్లిన విలేకరులపై ఈఈ దురుసు ప్రవర్తన, దుర్భాషలు..
### -ఈఈ తీరును ఖండించిన ఏపీయూడబ్ల్యూజే

పార్వతీపురం, డిసెంబర్ 8 మేజర్‌న్యూస్: పార్వతిపురం ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ప్రమోషన్లతో కూడిన బదిలీల్లో పారదర్శకత పాటించి సిబ్బందికి న్యాయం చేయాలని 1104 యూనియన్ కి చెందిన పార్వతిపురం శాఖ కార్యదర్శి వెంకట్రావు డిమాండ్ చేశారు. మానవతా దృక్పథంతో అనారోగ్య కారణాలతో ప్రస్తుతం అసిస్టెంట్ లైన్మెన్ గా పనిచేస్తున్న జడ ఆనందరావుకు పార్వతీపురం షిప్టు లైన్మెన్ గా నియామక ఉత్తర్వులు ఇవ్వాలని ప్రశ్నించారు. అందుకు ఈ వివి కిషోర్ ససేవర అనడంతో యూనియన్ నాయకులకు ఈ ఈ కు మధ్యన ఘర్షణ వాతావరణం మిగతా 2లో

# టీడీపీ జనసేన గెలుపే లక్ష్యంగా పని చేయాలి

### అధికారంలోకి వచ్చిన వెంటనే మత్స్యకారులను ఆదుకుంటాం
### టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**విశాఖపట్నం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:**టీడీపీ, జనసేన పార్టీల గెలుపే లక్ష్యంగా పని చేయాలని అధికారంలోకి వచ్చిన వెంటనే మత్స్యకారులను పూర్తి స్థాయిలో ఆదుకుంటామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కె. అచ్చెన్నాయుడు అన్నారు. ఎప్పటి నుంచో మత్స్యకారులకి టిడిపికి అనుబంధం ఉంద పేర్కొన్నారు. ఫిషింగ్ హార్బర్‌లో అగ్ని ప్రమాదం బోట్లు కాలిపోయిన బాధితులకు శుక్రవారం దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గండి బాబ్జి అధ్యర్యంలో టిడిపి భరోసా కార్యక్రమంలో భాగంగా నష్టపరిహారం అచ్చెన్నాయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు టీడీపీ ఒకే కుటుంబం అధికారంలో వున్నా లేకపోయినా టీడీపీకి మత్స్యకారులు అండగా ఉన్నారన్నారు. తుఫాన్ లొచ్చినప్పుడు మత్స్యకారులను అన్నివిధాలా ఆదుకుంది టీడీపేనని అన్నారు. 50 ఏళ్లకే మత్స్యకారులకు పెన్షన్ ఇచ్చిన ఘనత టీడీపీయేనని, మిచాంగ్ తుఫాన్ తో ప్రజలు తీవ్రంగా నష్టపోయినా జగన్ లో చలనం లేదన్నారు. జనసేన టీడీపీ కూటమికి మత్స్యకారులు అండగా ఉండాలని కోరారు. సంక్షేమ పథకాలు కొంతమందికే ఇచ్చి అన్ని వర్గాల వారిని జగన్ మోసం చేస్తున్నారని ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బాధిత మత్స్యకారులను పూర్తిస్థాయిలో ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. టీడీపీ ఓడిపోవడం వల్ల మత్స్యకార వర్గం తీవ్రంగా నష్టపోయిందన్నారు. ప్రతి మత్స్యకారుడి నినాదం జనసేన టీడీపీ కూటమి గెలుపే కావాలని అన్నారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ విశాఖ ఫిషింగ్ హార్బర్ ఘటన దురదృష్టకరమని, ఇలాంటి ప్రమాదం దేశంలో మిగతా 2లో

# ఐటి రంగంలో ప్రతి ఒక్కరూ స్కిల్స్‌పై దృష్టి పెట్టాలి




విశాఖపట్నం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్: ప్రస్తుత పరిస్థితుల్లో ఐ.టి రంగంలో పనిచేస్తున్న వారంతా స్కిల్స్‌పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఐవోసి ఎస్‌టిపిఎల్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సురేష్ బాత అన్నారు. మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ 24వ వార్షికోత్సవం సందర్భముగా మ్యాట్ (మిలీనియం ఆప్టిట్యూడ్ టెస్ట్-2023) మెరిటోరియస్ స్కాలర్‌షిప్ పరీక్షలో విజయం సాధించిన వారికీ శుక్రవారం నగదు, ప్రోత్సాహక బహుమతులు ప్రధాన కార్యక్రమం జరిగింది. దీనికి చీఫ్ గెస్ట్ గా డాక్టర్ సురేష్ బాత హాజరై మాట్లాడారు. గతంలో మాదిరిగా ఐ.టి రంగంలో ఉద్యోగాలు పొందాలంటే చాలా కష్టతరంగా ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితిలో సాంకేతిక శిక్షణ చాలా అవసరమన్నారు. అనంతరం ప్రొఫెసర్ రాజా పి పప్పు, (స్కూల్ అఫ్ బిజినెస్ డీన్, గీతం యూనివర్సిటీ) మాట్లాడుతూ కంప్యూటర్ నాలెడ్జి ఉంటే అన్నీ రంగాల్లో రాణించ వచ్చని అయన పేర్కొన్నారు. డాక్టర్ వై.జాహ్నవి (సి.ఎస్.ఈ. డిపార్టుమెంటు హెడ్ మిగతా 2లో

# 21 న నాడు -నేడు పనుల గ్రాండ్ లాంచింగ్

### మధ్యాహ్న భోజనం నాణ్యంగా అందించేలా చూడాలి
### సబ్జెక్టు టీచర్స్ ను సర్దుబాటు చేయాలి
### అన్ని రెసిడేన్షియల్ పాఠశాలలలో 10 ఫలితాల్లో శత శాతం కావాలి
### నాడు నేడు పనులపై సమీక్షించిన కలెక్టర్ నాగలక్ష్మి

విజయనగరంబ్యూరో, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్ :మొదటి విడత నాడు - నేడు క్రింద చేపట్టిన పనులన్నిటినీ డిసెంబర్ 21 న మెగా లాంచింగ్ చేయనున్నారని, ఈ లోపల స్కూల్ మైంటేనెన్స్ ఫండ్ నుండి ఫినిషింగ్ పనులన్నిటినీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. నాడు నేడు క్రింద తొలి విడత లో 840 పాఠశాలలను పూర్తి చేసామని , ఆ పనులలో అదనపు భవనాలతో పాటు టాయిలెట్స్ , తాగు నీరు, చిన్న చిన్న మరమ్మత్తులు, తదితర అభివృద్ధి పనులు చేపట్టామని, వాటన్నిటినీ డిసెంబర్ 21 న ప్రారంభించి ఆయా స్కూల్స్ కు అంకితం చేయనున్నామని తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియం లో నాడు నేడు పనుల పురోగతి పై ఎం.ఈ.ఓ లు, ఇంజనీర్ల తో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రివాల్వింగ్ ఫండ్ కోసం వివరాలను వెంటనే అప్లోడ్ చేయాలని, ఈ నెల 20 తర్వాత నిధులు విడుదల అవుతాయని తెలిపారు. అదే విధంగా రెండవ దశ -బి క్రింద 700 అంగన్వాడీ కేంద్రాలను నిర్మించడానికి అంచనాలను వారం లోగా పంపించాలని తెలిపారు. రెండవ దశలో మొదటగా అంగన్వాడీ కేంద్రాలను పూర్తి చేయాలని, తదుపరి అదనపు తరగతి గదులు , మేజర్, మైనర్ మరమ్మత్తులను, కిచెన్ షెడ్లను చేపట్టాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం లో ఇచ్చే ఆహారం నాణ్యంగా ఉండేలా ఎం.ఈ.ఓ లు చూడాలని, ఏజెన్సీలకు గట్టి వార్నింగ్ ఇవ్వాలని, వెంటనే ఈ విషయంపై స్కూల్స్ లో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఇటీవల కాలంలో ఎస్.ఎఫ్.ఐ సంఘం వారు ధర్నాలు చేస్తూ పాఠశాలలలోని లోపాలతో కూడిన జాబితాను అందించారని, ముఖ్యంగా ఎం.డి.ఎం, టాయిలెట్స్, తాగు నీరు, పారిశుధ్యం, సబ్జెక్టు టీచర్స్ తదితర అంశాల పై విజ్ఞప్తి చేసారని తెలిపారు. ఇంజనీరింగ్ సహాయకులు, సంక్షేమ సహాయకులను చైతన్యం చేసి అన్ని పాఠశాలలలో మౌలిక వసతుల పై ఎం.ఈ.ఓ లు దృష్టి పెట్టాలని సూచించారు. సబ్జెక్టు టీచర్స్ ను సర్దుబాటు చేయాలని, గ్యాప్ లేకుండా అన్ని తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



ఇటీవల తుఫాన్ల సందర్భంగా 3 రోజుల పాటు పాఠశాలలకు సెలవులను ప్రకటించడం జరిగిందని, అయితే సిలబస్ పూర్తి చేయడానికి ఈ నెల లో వచ్చే సెలవులను రద్దు చేసి పాఠశాలలను నడపాలని ఆదేశించారు. 10 వ తరగతి కోసం 100 రోజుల ప్రణాళిక తయారు చేయాలని, 10 పరీక్షల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో శత శాతం ఫలితాలు వచ్చేలా చూడాలని, ముఖ్యంగా రెసిడెన్షియల్ స్కూల్స్ లో తప్పనిసరిగా 100 శాతం ఫలితాలు రావాలని అన్నారు. వెనుకబడి ఉన్న సబ్జక్ట్స్ లో ప్రత్యేక తరగతులను నిర్వహించాలని, పరీక్ష ప్రాతిపదిక గానే ఇక పై తరగతులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశం లో డి.ఈ.ఓ లింగేశ్వర రెడ్డి, ఐ.సి.డి.ఎస్ పి.డి శాంత కుమారి, ఎం.ఈ.ఓ లు, ఎఇ.ఈ.,ఏ.ఈ లు పాల్గొన్నారు

## సుంకర మెట్ట శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో ఏకాదశి పూజలు



**అనకాపల్లి, డిసెంబరు 8 , మేజర్ న్యూస్:** స్థానిక సుంకరమెట్ట వద్ద వేంచేసియున్న శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో శుక్రవారం అనకాపల్లి వైకాపా పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయానికి విచ్చేసిన రత్నాకర్ ని ఆలయ కమిటీ ఛైర్మన్ కె.ఎం.నాయుడు, కమిటీ సభ్యులు తదితరులు సాదరంగా ఆహ్వానించి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రత్నాకర్ కి తీర్ధ ప్రసాదములు అందజేసి స్వామివారి చిత్ర పటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ కె.ఎం.నాయుడు, శ్రీ జగన్నాధస్వామి గుడి ఛైర్మన్ దాడి ఈశ్వరరావు, శిలపరశెట్టి బాబీ, యల్లపు శ్రీనివాసరావు, సత్యనారాయణ స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్ మారిశెట్టి శ్రీను, యింటి త్రినాధ్, కోరిబిల్లి ఆరుద్ర, వేగి పవన్‌కుమార్, ఆదారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 13,14 తేదీ లలో కొబ్బరి తోట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వెండి కవచ మహోత్సవ నిర్వహణకు సన్నాహాలు



**అనకాపల్లి, డిసెంబర్ 8, మేజర్ న్యూస్:** స్థానిక గవరపాలెం దిబ్బవీధి, కొబ్బరితోట లోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి కి వెండి లక్ష్మీనరసింహస్వామి కవచం, లక్ష్మీ ఆండాల్ అమ్మవారికి వెండి చీర అలంకరణ మహోత్సవం ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి . ఈ నెల 13, 14 తేదీల్లో నిర్వహించే మహోత్సవానికి సంబంధించిన పోస్టర్ స్థానిక లక్ష్మీ నారాయణనగర్‌లో గల డీవీఆర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వైసీపీ పాంర్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ 80వ వార్డు ఇన్‌ఛార్జి కొణతాల భాస్కరరావు, ఆలయ నిర్వాహకులు మళ్ల రామచంద్రరావు, దొడ్డి సత్యనారాయణ, దాడి రాము, సూరిశెట్టి జగన్నాథ రవి, దార్ల శ్రీనివాసరావు, వి.రాజేంద్ర, సిలపరశెట్టి బాబీ, బొడ్డపాటి చినరాజారావు, ఇంటి త్రినాధ్, సిలపరశెట్టి బాబీ తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణీ



**అనకాపల్లి, డిసెంబర్ 8, మేజర్ న్యూస్:** పేద మహిళలకు నిత్యావసర వస్తువులను ప్రముఖ వ్యాపారవేత్త సంఘ సేవకులు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) స్వంత నిధులతో సమకూర్చడం జరిగింది. పేద మహిళలకు ధైర్యాన్ని ఇచ్చే విధంగా ఎంవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బియ్యం బస్తాలను ఆ వృద్ధురాలుకి పంపించి, మనసున్న మారాజుగా ఎంవిఆర్ పేరు తెచ్చుకున్నారు. తన చారిటబుల్ ట్రస్ట్ సిబ్బంది ద్వారా ఆ పేద మహిళకు బియ్యం బస్తాలను పంపించి ఆమె ఆకలి తీర్చేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు ఆ వృద్ధురాలు ఆనందం పడి, ఇటువంటి వ్యక్తి రాజకీయాల్లోకి వచ్చి మాలాంటి అనాధలను, నిస్సహాయులను ఆదుకోవాలని ఎం వి ఆర్ సిబ్బంది వద్ద వేడుకున్నారు. ఎంవిఆర్ ఉదారత కు పలువురు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ చారిటబుల్ ట్రస్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి బృందావన్ కాలనీలో భారీ అన్నసమారాధన



**అనకాపల్లి, డిసెంబర్ 8, మేజర్ న్యూస్:** అనకాపల్లి శ్రీ సాయి బృందావన్ కాలనీ వాసులు శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవాల సందర్భంగా భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరైన అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్‌సీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ విష్ణుమూర్తి ప్రారంభించారు. వారిని కాలనీ అధ్యక్ష, కర్యదర్శులు, దొడ్డి నూక అప్పారావు, రాజేంద్ర ప్రసాద్, నోబుల్ చారిటీస్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్ నూకరాజు ఘనంగా సన్మానించారు.పూజలు నిర్వహించి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా తమ కాలనీ వాసులు గత 4 సం: నుండి ఎదుర్కొంటున్న రోడ్, మంచి నీటి కొళాయి సమస్యలను, మురికి కాలువ ల సమస్య లను వివరించారు. మంత్రి అమర్నాథ్, ఎమ్.పి. డా. సత్య వతమ్మ , కార్పొరేటర్ కోరిక మేరకు, ప్రజలకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు ఇక్కడ కార్పొరేటర్ ఎమ్.పి. గారి సహకారంతో, 3.5.కోట్ల ఎమ్.పి. నిధులతో రాజు పాలెం గ్రామానికి రోడ్ వేయించారు.కానీ ఈ కాలనీ నీ అభివృద్ధి చేయలేదు. మంచి నీటి కొళాయి కోసం , రోడ్ కోసం ఎన్నో పర్యాయాలు ఏదో ఒక నిధులతో, 11 వ తేదీన జరిగే స్టాండింగ్ కౌన్సిల్ సమ్మేళనంలో, మేయర్ కి, కమిషనర్ కి తెలియ జేసి మాకో లనీ కి రోడ్లు, మంచి నీటి కొళాయి లు సాంక్షన్ అయే విధంగా చర్యలు తీసుకోవాలని మహిళలు, బ్రహ్మణి, బుజ్జి, దీపిక, జగ్గప్పరావ్, తదితరులు విన్నవించుకున్నారు. పెళ్లి రోజు జరుపుకుంటున్న లక్ష్మణ్ కుమార్, లక్ష్మీ భాయ్ దంపతుల ను డాక్టర్ విష్ణుమూర్తి ఆశీర్వదించారు . ఎంపీ డాక్టర్ సత్యవతి ఢిల్లీ నుండి వచ్చిన తరువాత, మంత్రి తో మాట్లాడి, ఈశమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తానని డాక్టర్ నూకరాజు తెలియజేశారు.

## తుఫాన్ ప్రభావిత పొలాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్

**దేవరాపల్లి, డిసెంబర్ 8 మేజర్‌న్యూస్ :** మండలంలోని ఎం.అలమండ పరిసర ప్రాంతాలలో భారీ వర్షాల కారణంగా తడిచి ఆరబెట్టిన ధాన్యం రాశులను, దెబ్బ తిన్న పంటలను డిప్యూటీ సిఎం బూడి ముత్యాల నాయుడు, జిల్లా కలెక్టర్ రవి సుభాష్ పటాన్ శెట్టి పరిశీలించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి బూడి పర్యటించారు. కౌలు రైతుల నుంచి కూడా ధాన్యం కొనుగోలు చేస్తామని వారు ఈ సందర్భంగా అన్నారు.సబ్సిడీపై మినుము విత్తనాలు సరఫరా చేసి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం పంట పొలాల్లో తడిచిన కంకులపై ఉప్పు నీటి ద్రవాన్ని మంత్రి పిచ్చికారి చేశారు. రవాణా, హమాలీ చార్జీలు, గోనె సంచుల డబ్బులను కూడా త్వరగా చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.కౌలు రైతులనుంచి కూడా ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై, వ్యవసాయ శాఖ అధికారులు. జడ్పిటిసి కర్రి సత్యం, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు స్థానిక సర్పంచ్ దాడి జగన్, వీఆర్వో పోతల శంకర్, ఎంపిటిసి పోతల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు పంట నష్టం జరిగిన రైతన్నలకు రెండు రోజులలో నష్టపరిహారం

### ఎంపిపి సూరిబాబు



**అనకాపల్లి రూరల్, డిసెంబర్ 8, మేజర్ న్యూస్:** అనకాపల్లి జిల్లా అనకాపల్లి మండలం వెంకుపాలేం గ్రామంలో అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు శుక్రవారం పర్యటించారు. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు నేలమట్టమైన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎంపీ మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ అకాల వర్షాలకు పంట నష్టం జరిగిన రైతన్నలకు రెండు రోజులలో నష్టపరిహారం అందేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారని అందుచేత రైతులెవ్వరు అధైర్య పడద్దని తెలిపారు. అలాగే రైతుల కోరిక మేరకు వేంకుపాలెం నుండి కుంచగి వెళ్ళే రహదారిని ఒక కిలో మీటర్ రోడ్డు పొలాలు కంటే కిందికి వచ్చే విధంగా చేయ్యాలి అని చెప్పారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ దృష్టికి తీసుకోని వెళ్ళి రైతుల ఇబ్బంది లేకుండా చేస్తా అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడి, ఏ ఓ, సర్పంచ్ రాపెట్టి నాగేశ్వర రావు, ఎంపీటీసీ వెంకటేష్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మొల్లి అప్పారావు, వైసిపి నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## తమ్మయ్యపేటలో దాడి రత్నాకర్ పర్యటన



**అనకాపల్లి రూరల్, డిసెంబర్ 8, మేజర్ న్యూస్:** అనకాపల్లి వైకాపా పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ శుక్రవారం మండలంలోని తమ్మయ్యపేట గ్రామంలో పర్యటించారు. ముందుగా గ్రామంలోని పాఠశాల సందర్శించారు. అక్కడ విద్యార్థులకు సరైన వసతి సౌకర్యాలు లేకపోవడంతో తన సొంత నిధులతో మరుగుదొడ్లు కట్టించి అందుబాటులో తెస్తానని చెప్పారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రంలో ఫ్యాన్లు లేకపోవడంతో తన సొంత నిధులతో రెండు ఫ్యాన్లు ఏర్పాటు చేస్తానని చెప్పారు. గ్రామంలో 14 గ్రామాల ప్రజల ఆరాధ్య దేవత, కోరిన కోర్కెలు తీర్చే శ్రీ పదమటమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఇక్కడ శ్రీ పదమటమ్మ తల్లి అమ్మవారికి ఆలయం లేదని, ఆలయం నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు ఆయనకు విన్నవించారు. గుడి నిర్మాణానికి తన సొంత నిధులు లక్ష రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

- ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు
- ఎం.అలమండలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం




**దేవరాపల్లి, డిసెంబర్ 8 , మేజర్‌న్యూస్ :** ప్రతి రైతు వద్ద ఉన్న ధాన్యపు గింజను కొనుగోలు చేసేందుకు సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి చర్యలు చేపట్టారని డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు అన్నారు. మండలంలోని ఎం.అలమండ గ్రామంలో రైతు భరోసా కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ రవి సుభాష్ పఠాన్ శెట్టితో కలిసి మంత్రి బూడి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుకు తమ ఖాతాలో డబ్బులు జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. పండిన పంటలు చూసి రైతులు ఆనందంగా ఉన్న సమయంలో అకాలవర్షాలు రైతులకు తీవ్ర నష్టం కలిగించిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విధానం వలన అధికార యంత్రాంగం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో రైతులు కొంతమేర అప్రమత్తమయ్యారన్నారు. గత ప్రభుత్వంలో ప్రతి రైతు దళారీ వ్యవస్థ మీద ఆధారపడే వారిని సీఎం జగన్ పరిపాలన విధానాల వలన దళారీ వ్యవస్థకు తోవ లేకుండా, తూనికల్లో తేడా లేకుండా రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు. ధాన్యం రంగు మారిన కొనుగోలు చేసేలా చర్యలు చేపడతామన్నారు. ధాన్యం కొనుగోలు విషయమే రైతులు ఎటువంటి ఆందోళనకు, భయానికి గురి కావాల్సిన అవసరం లేదన్నారు. జిల్లా కలెక్టర్ రవి సుభాష్ పఠాన్ శెట్టి మాట్లాడుతూ గత ఏడాది మాదిరిగానే రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. అనంతరం రైతులకు మినుము విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కెవిఎల్ఎం మూర్తి, డి. ఎం. పి. జయంతి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి. మోహనరావు,జిల్లా కోపరేటివ్ శాఖ అధికారి కిరణ్ కుమారి, మండల ప్రత్యేక అధికారి రవీంద్రనాథ్, మాజీ ఎంపీపీ, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, జడ్పిటిసి కర్రి సత్యం, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, గౌరవ కార్పొరేషన్ డైరెక్టర్,స్థానిక సర్పంచ్ దాడి జగన్, మాజీ సర్పంచ్ పోతల లక్ష్మీ శంకర్, మండల యువజన విభాగం అధ్యక్షులు కర్రి సూరి నాయుడు, మండల జె ఎస్ సి కన్వీనర్ కె.వి.రమణ, తహసీల్దార్ ఎం.లక్ష్మి, ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి ఎల్. వై కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు

## రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది. ఎమ్మెల్యే గొల్ల.



**యస్ రాయవరం,డిశంబరు 8,మేజర్ న్యూస్ :** మిచౌంగ్ తుఫాను ధాటికి విలవిల్లాడుతున్న రైతాంగాన్ని ప్రభుత్వం తప్పక ఆదుకుంటుందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. శుక్రవారం ఆయన ధర్మవరం వద్ద వరహానది ఉధృతికి ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించారు. వరికి ఎకరాకు ముప్పై వేల రుపాయలు వరకు పెట్టుబడి పెట్టి చివర దశకు వచ్చేసరికి గంగపాలవడంతో తీవ్రం నష్టపోయామని రైతులు తెలిపారు. మండలంలోని పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి సత్వరమే పంపించాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. ప్రకృతి ప్రకోపానికి రైతాంగం బలి కావడం నిజంగా దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు వ్యవసాయాధికారి సౌజన్య ఆర్ బి కె సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## తమ్మయ్యపేటలో దాడి రత్నాకర్ పర్యటన.



**అనకాపల్లి రూరల్, డిసెంబర్ 8, మేజర్ న్యూస్:** అనకాపల్లి వైకాపా పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ శుక్రవారం మండలంలోని తమ్మయ్యపేట గ్రామంలో పర్యటించారు. ముందుగా గ్రామంలోని పాఠశాల సందర్శించారు. అక్కడ విద్యార్థులకు సరైన వసతి సౌకర్యాలు లేకపోవడంతో తన సొంత నిధులతో మరుగుదొడ్లు కట్టించి అందుబాటులో తెస్తానని చెప్పారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రంలో ఫ్యాన్లు లేకపోవడంతో తన సొంత నిధులతో రెండు ఫ్యాన్లు ఏర్పాటు చేస్తానని చెప్పారు. గ్రామంలో 14 గ్రామాల ప్రజల ఆరాధ్య దేవత, కోరిన కోర్కెలు తీర్చే శ్రీ పదమటమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఇక్కడ శ్రీ పదమటమ్మ తల్లి అమ్మవారికి ఆలయం లేదని, ఆలయం నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు ఆయనకు విన్నవించారు. గుడి నిర్మాణానికి తన సొంత నిధులు లక్ష రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తుపాను వల్ల నష్ట పోయిన రైతులను, కౌలుదారులను ప్రభుత్వం ఆదుకోవాలి.



అనకాపల్లి రూరల్, డిసెంబర్ 8, మేజర్ న్యూస్: మించౌంగ్ తుపాను కారణంగా తుమ్మపాల, బవులువాడ తదితర గ్రామాల్లో నష్టపోయిన పంటలను సీపీఐ బృందం శుక్రవారం పరిశీలన చేసింది. తుపాను కారణంగా రైతుల చేతికి వచ్చిన పంట చేజారిపోయిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణ మూర్తి వద్ద రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను కారణంగా నష్టపోయిన రైతుల పొలాలను అటు ప్రజా ప్రతినిధులు గాని ఇటు అధికారులు గానీ ఇప్పటికీ పరిశీలన చేయకపోవడం చాలా దుర్మార్గమని, ప్రజా ప్రతినిధులు, అధికారులపై మండిపడ్డారు. తక్షణమే పరిశీలన చేసి రైతులకు, కౌలుదారులకు సరైన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అప్పులు చేసి పెట్టి బడి పెట్టిన రైతులు తీవ్రంగా నష్టపోవడం వల్ల నిరాశ నిస్పృహలకు గురవుతున్నారని తెలిపారు. పెట్టిన పెట్టుబడి, రైతు కష్టం కూడా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. రైతులెవరో, కౌలు రైతులెవరో సరైన పరిశీలన చేసి కౌలు రైతులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంటల నష్టాలను అంచనా వేసి సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అప్పులు చేసి పెట్టుపడి పెట్టిన కౌల రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించకపోతే చావే శరణ్యం అనే పరిస్థితిలో ఉన్నారని అన్నారు. సీపీఐ జిల్లా ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ దృష్టికి నష్ట పోయిన పంటల వివరములు, రైతాంగం ఆవేదన తెలిజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజన దొరబాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు, సిపిఐ రూరల్ చెల్లూరు నాగరాజు, సెక్రెటరీ దేవుడు బాబు, నారాలశెట్టి సత్యనారాయణ, వియ్యాపు రాజు, వేముల కన్నబాబు, పప్పల ఈశ్వరరావు, వియ్యపు రమణ, ఎం తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావిత పొలాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్

దేవరాపల్లి, డిసెంబర్ 8 (మేజర్ న్యూస్ ) : మండలంలోని ఎం.అలమండ పరిసర ప్రాంతాలలో భారీ వర్షాల కారణంగా తడిచి ఆరబెట్టిన ధాన్యం రాశులను, దెబ్బతిన్న పంటలను డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, జిల్లా కలెక్టర్ రవి సుభాష్ పటాన్ శెట్టి పరిశీలించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి బూడి పర్యటించారు. కౌలు రైతుల నుంచి కూడా ధాన్యం కొనుగోలు చేస్తామని వారు ఈ సందర్భంగా అన్నారు.సబ్సిడీపై మినుము విత్తనాలు సరఫరా చేసి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం పంట పొలాల్లో తడిచిన కంకులపై ఉప్పు నీటి ద్రవాన్ని మంత్రి పిచ్చికారి చేశారు. రవాణా, హమాలీ చార్జీలు, గోనె సంచుల డబ్బులను కూడా త్వరగా చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.కౌలు రైతులనుంచి కూడా ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై, వ్యవసాయ శాఖ అధికారులు. జడ్పిటిసి కర్రి సత్యం, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు స్థానిక సర్పంచ్ దాడి జగన్, వీఆర్వో పోతల శంకర్, ఎంపిటిసి పోతల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య అనకాపల్లి-అల్లూరి

## ఖచ్చితమైన పంట నష్ట నివేదికను తయారు చేయాలి




**రావికమతం, డిసెంబర్ 8 మేజర్‌న్యూస్:** మిచౌంగ్ తుఫాన్ కు మండలంలో పంట నష్ట వివరాలను పూర్తిస్థాయిలో సేకరించాలని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కంచిపాటి జగన్నాధ రావు కోరారు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా చైర్మన్ జగన్నాథరావు మాట్లాడుతూ తుఫానుకు వరి చెరుకు ఉద్యానవన పంటలు నష్టం జరిగిన విషయం తెలిసిందన్నారు ఈ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని కోరారు . నష్టపరిహారం అందలేదని ఏ ఒక్క రైతు నుంచి ఫిర్యాదు లు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు రంగు మారిన తడిసిన ధాన్యం కొనుగోలు కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేసినందున వీటిని అమలు చేసే బాధ్యత కూడా అధికారులది నని తెలిపారు రబి సీజనకు రైతులను సన్నద్ధం చేయాలని దీనికి అవసరమైన విత్తనాలను సిద్ధం చేయాలని జగన్నాథరావు కోరారు మండల వ్యవసాయ శాఖ అధికారిని డి రూప కన్వీనర్ గా వ్యవహరించిన ఈ సమావేశంలో ఎండిఓ వెంకన్న బాబు తాసిల్దార్ మహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## అబ్బురపరిన కోటవీధి శ్రీ భోగలింగేశ్వరస్వామి ఆలయంలో కోలాట నృత్యం



**అనకాపల్లి, డిసెంబర్ 8 మేజర్‌న్యూస్:** స్థానిక గవరపాలెం కోటవీధి లోని శ్రీ స్వయం భూ భోగలింగేశ్వరస్వామి ఆలయంలో ఆ దేవస్థాన ఛైర్మన్ ఆళ్ళ నాగేశ్వరరావు అధ్వర్యంలో నిర్వహించిన కోలాట నృత్యం అబ్బురపర్చింది. ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం పెంటకోట ధనలక్ష్మి నేతృత్వం లో కోలాట కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమములో గవరపాలెం పెదరామ స్వామి దేవాలయం వారి శ్రీ పెదరామ కళా తరంగిణి శ్రీ సంపత్ వినాయక కోలాట టీమ్, చిన సంపత పురము వారు, శ్రీ రామ సత్యదేవ కోలాటం టీమ్, ఎస్ బిబి కాలేజ్ జంక్షన్ వారు హాజరైన నృత్య ప్రదర్శన కొలాటముతో భక్తులను ఆకట్టుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఆళ్ల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఈ మూడు టీములు కలిసి కోలాటం చేస్తుంటే దేవాలయ ప్రాంగణం పూర్తిగా శివ నామ స్మరణతో మారు మ్రోగింది అన్నారు, పూర్తి స్థాయిలో శివ భక్తి గీతాలతో కోలాటం నిర్వహించటం విశేషమన్నారు , అతి చిన్న వయసులోనే 176 గ్రామాలలో కోలాటం నేర్పించి టీములు గా తయారు చేసిన పెంటకోట ధనలక్ష్మి ని చైర్మన్ ఆళ్ల నాగేశ్వర రావు శాలువాతో సత్కరించి మరింత అభివృద్ధి చెందాలని అభినందించారు అలాగే ఈ రోజు కార్తీక మాస ములో వచ్చే ఏకాదశి అయినందున అర్చకులు. పేరూరి చిన్ని స్వామి పరూరి సాత్విక శర్మల ఆధ్వర్యములో స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించి రాత్రి 8 గంటలకు ప్రత్యేక అలంకరణలో స్వామి వారి దర్శనం వుంటుం దన్నారు.ఈ కార్యక్రమము లో ధర్మకర్త లు కొణతాల కృష్ణం రాజు, వాసుపల్లి తాతయ్యలు, కాండ్రేగుల రాము, కొణతాల త్రినాథ్ రావు, మెలిపాకా ఈశ్వర రావు, సింగంపల్లీ నాగరాజు లు పాల్గొన్నారు.

## శ్రీ నూకాంబిక అమ్మవారినీ దర్శించుకున్న అయ్యప్పస్వామి భక్తులు



**అనకాపల్లి, డిసెంబర్ 8 మేజర్‌న్యూస్:** అనకాపల్లి నుంచి శబరిమల బయలుదేరే ముందు శ్రీ గౌరీ రైతుసంఘం అయ్యప్ప ఆశ్రమం అయ్యప్ప స్వాములు నూకాంబిక అమ్మవారి నీ దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. 41 రోజులు దీక్ష పూర్తిచేసుకున్న స్థానిక శ్రీ గౌరీ రైతుసంఘం ఆశ్రమ అయ్యప్పస్వాములు వంద మంది, ఆశ్రమ నిర్వాహకులు కొణతాల పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో..శబరిమల వెళ్లేముందు అనవాయితీ ప్రకారం శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకొని హారతి తీసుకొని అమ్మవారిని స్తుతిస్తూ భక్తి పాటలు ఆలపించారు. దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ ఆశ్రమ గురుస్వాములు కాండ్రేగుల సీతారామ బాబ్జి, మళ్ల సూరిబాబు, కోలపర్తి కన్నబాబు, పీలా శ్యాం, పీలా రాముడు (శివశక్తి )లకు షాలువాలు వేసి, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. స్వాములందరికి అమ్మవారి ఆశీర్వాదం, ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు కొణతాల పూర్ణచంద్రరావు మాట్లాడుతూ.. ధర్మకర్తల మండలి ఆహ్వానం మేరకు విచ్చేసిన స్వాములందరికి అమ్మవారి ఆశీర్వాదం అందించిన దేవస్థానం వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని, అవకాశమున్న దాతలు అమ్మవారి ఆలయ నిర్మాణానికి తమవంతు విరాళాలు అందించాలని కోరారు. చైర్మన్ కొణతాల మురళీకృష్ణ మాట్లాడుతూ.. అనకాపల్లి లో గత 20 సంవత్సరాలు గా అత్యంత భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణ తో నిర్వహించబడుతున్న శ్రీ గౌరీ రైతుసంఘం ఆశ్రమం స్వాములు ప్రతీ సంవత్సరం దీక్ష ముగించే ముందు అమ్మవారి దర్శనం నిమిత్తం రావడం సంప్రదాయం అని పేర్కొన్నారు.రాష్ట్ర మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ గారి సారథ్యంలో, దేవదాయ ధర్మదాయ శాఖ ఇంజినీరింగ్ అధికారుల సూచనలతో 10 కోట్ల రూపాయిల వ్యయం తో దేవాలయ నిర్మాణం శరవేగంగా కొనసాగుతోందని.. సాధ్యమైనంత వరకు కొత్త అమావాస్య పండుగ కి అమ్మవారి మూలవిరాట్ దర్శనం భక్తులకు అందించేలా ఈఓ బండారు ప్రసాద్, తమ ధర్మకర్తలమండలి ప్రయత్నిస్తున్నామన్నారు. ఆలయ నిర్మాణం లో దాడి జయవీర్ కూడా తన వంతు పూర్తి సహకారం అందిస్తున్నారన్నారు. ఆలయ సిబ్బంది, అమ్మవారి సేవకులు తో పాటు అందరం సమిష్టి గా చేస్తున్న ఈ కృషి మరో 500 సంవత్సరాలకు పైగా నిలిచి చరిత్ర సృష్టిస్తుందనడం లో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు .భక్తులు ఎవరైనా తమ విరాళాలు అందించడం ద్వారా తాము కూడా ఈ మహాయజ్ఞం లో పాలుపంచుకోవచ్చని విజ్ఞప్తి చేశారు

# ఫ్రై డే అంటే పరిశుభ్రమైన రోజుగా గుర్తుండి పోవాలి

## జిల్లా మలేరియా అధికారికే వరహాలదొర



మునగపాక, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్: ఫ్రైడే అనగానే ప్రజలకు పరిశుభ్రమైన రోజుగా గుర్తుండిపోవాలని జిల్లామలేరియాఅధికారి కే.వరహాలదొర అన్నా రు. నాగులపల్లి గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి శుక్రవారం తమ పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీటి నిల్వలను తొలగించుకునే దినంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నీటి నిల్వలు వలన దోమల అభివృద్ధి చెంది మలేరియా, ఫైలేరియా, డెంగీ, చికెన్ గున్యా, తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అవి రాకుండా ఉండడం కోసం ప్రతి శుక్రవారం పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని తెలియజేయలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్ దేవ కాంత, ఆరోగ్య పర్యవేక్షకులు ఎం ఉమా మహేష్, వైద్య సిబ్బంది పి ఎన్ వి అప్పారావు, విల్లూరి జగన్నాధరావు, ఎం ఎల్ హెచ్ పి మౌనిక, ఏఎన్‌ఎంలు గుణ లక్ష్మి, పద్మ, కార్యకర్తలు కుమారి, చంద్రకాంత, శ్రావణి,అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన అమ్మనరావు

## నాటు సారా తయారు చేసిన విక్రయించినా కఠిన చర్యలు



గరుగుబిల్లి, డిసెంబర్ 8, మేజర్ న్యూస్: మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా వై అమ్మనరావు శుక్రవారం బాధ్య తలు స్వీకరిం చారు.స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన ఎం రాజే ష్ కు సీతానగరం పోలీస్ స్టేషన్ కు ఇటీవల బదిలీ అయ్యింది. ఈ మేరకు బత్తిలి పోలీస్ స్టేషన్లో ఎస్ ఐగా పనిచే స్తున్న అమ్మనరావును స్థానిక ఎస్సైగా నియమిస్తూ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వులు జారీ చేశారు. నూతన ఎస్ ఐ బాధ్యతలు స్వీకరించిన అమ్మ నరావు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రత లకు ఎటువంటి విఘాతము కలగకుండా ఉండేలా తనవంతు కృషి చేస్తానన్నారు. అదే విధంగా గ్రామాల్లో ఎవరైనా నాటుసారా తయారు చేసిన మరియు విక్రయించిన కఠిన చర్యలు చేపడతామని ఈసంద ర్భంగా హెచ్చరించారు.

# హుకుంపేట వైసిపి బస్సుయాత్ర రద్దు



అరకులోయ, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్: అరకులోయ నియోజకవర్గం పరిధిలోని హుకుంపేటలో ఈనెల 13వ తేదీ బుధవారం నిర్వహించ తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర రద్దయి నట్టు స్థానిక ఎమ్మెల్యే చెట్టి.పాల్గుణ తెలిపారు. నియోజకవర్గ కేంద్రం అరకు లోయ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో శుక్రవారం మాట్లాడారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను కారణంగా రైతన్నలు అసౌకర్య పరిస్థితుల్లో ఉన్న దృష్ట్యాబస్సు యాత్రను రద్దు చేసినట్టు ఆయన చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచనల మేరకు తప్పనిసరి పరిస్థితుల్లో బస్సు యాత్రను వాయిదా వేయాల్సి వచ్చిందన్నారు. ప్రస్తుతం తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు జరుగుతున్నాయని, ఈ ప్రక్రియ ముగిసిన అనంతరం వైయస్సార్సీపి అగ్రనేతల నిర్ణయం మేరకు బస్సు యాత్ర నిర్వహిస్తామని ఆయన తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు బస్సు యాత్ర నిర్వహించే తేదీని ఖరారు చేసిన తరువాత ఆ తేదీని పత్రికా ముఖంగా ప్రకటిస్తామని ఆయన చెప్పారు. ఈ మేరకు బస్సు యాత్ర రద్దయిన విషయాన్ని వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గమనించాలన్నారు. హుకుంపేటలో నిర్వహించే వైసిపి బస్సు యాత్ర రద్దయిన విషయాన్ని నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాలకు సమాచారం పంపినట్టు ఎమ్మెల్యే చెట్టి. పాల్గుణ తెలిపారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల వేతన వెతలు

## - రాష్ట్ర కన్వీనర్ యం.వి.రమణ



విజయనగరం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు ఆధ్వర్యంలో 26 జిల్లాల్లో సుమారు 6000 ఆర్ట్, క్రాఫ్ట్,వ్యాయామ ఉపాధ్యాయులుగా వేతనాలు అందక నానా అవస్థలు పడుతున్నామని ఏపి వర్క్ఆర్ట్, వ్యాయామ ఉపాధ్యాయుల యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ మండల వెంకట రమణ జిల్లా అధ్యక్షుడు కాళ్ల సురేష్ ,కోశాధికారి శేఖర్ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం విజయనగరంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పాఠశాల విద్యలో రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న పిటిఐలకు గత మూడు నెలలుగా వేతనాలు అందక నా అవస్థలు పడుతున్నామన్నారు. ప్రభుత్వ పెద్దలు,అధికారులు స్పందించి వేతన బకాయిలు తక్షణమే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశా రు. ప్రభుత్వ నిర్లక్ష్యధోరణి కారణంగా సకాలంలో వేతనాలు అందక వేలాది కుటుంబాలు రోజులు కూడా గడవక ఇబ్బందులు పడుతున్నాయన్నారు. వరుసగా నాలుగో నెల కూడా అప్పులు చేసుకుంటేనే మా కుటుంబాలు జీవనం గడపాల్సిన పరిస్థితిలో ఉన్నాయన్నారు. ప్రస్తుత పరిస్తితులలో మాలాంటి చిరుద్యోగులకు అప్పు కూడా దొరకడం లేదని, ధరలు పెరుగుదల జీవన ప్రమాణాలు దృష్ట్యా మా యొక్క వేతనం రూ.14,200 కూడా నెలవారి కుటుంబ పోషణకు సరిపోవడం లేదన్నారు. ప్రజాసంకల్ప యాత్రలో ప్రభుత్వం వచ్చిన వెంటనే అర్హులైన వారందరినీ క్రమేనా రెగ్యులర్ చేస్తామని, ఎంటిఎస్ అమలు చేస్తామని జగన్మోహన్ రెడ్డి గారు హామీ ఇచ్చి ఉన్నారని, రెగ్యులర్ మాట పక్కన పెడితే కనీస వేతనాలు కూడా అమలకు నోచుకోవడం లేదన్నారు. గత పిఆర్సి అమల్లోనూ సమగ్ర శిక్ష ఉద్యోగులను పరిగణలోకి తీసుకోలేదని, ఇటీవలే సమగ్ర శిక్ష ఉద్యోగులకు 23 శాతం వేతనాలు పెంపుదల చేస్తామని ప్రభుత్వ పెద్దలు రాష్ట్ర కార్యాలయం నుండి ప్రకటనలు కూడా ఇచ్చి ఉన్నారని, సుమారు 6 నెలలు గడుస్తున్న అది కూడా అమలుకు నోచుకోవడంలో తాత్సారం జరుగుతోందన్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష పార్ట్ టైం ఇన్స్పెక్టర్లు ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఇటీవల కాలంలో పిటిఐలు మరణించారని, వారికి కూడా సకాలంలో ప్రభుత్వం నుంచి అందవలసిన ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో ఎ.పి.వర్క్ఆర్ట్, క్రాఫ్ట్ వ్యాయామ ఉపాధ్యాయుల యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కె.ఈశ్వరరావు, రాజు, రాజినాయుడు మహిళా ప్రతినిధులు సత్యవతి, జ్యోతి, చైత్రరాణి, పాల్గొన్నారు.

# మురికినీరు నిల్వతో ఇబ్బందులు



గొలుగొండ, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్: గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏఎల్ పురంలోని పలు వీధుల్లో మురికి నీరు రోడ్లపై నిల్వ ఉండిపోయింది. ఇక్కడ డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు అంటున్నారు. వినాయకవీధితో పాటు పలు వీధుల్లో రోడ్డుపై మురికినీరు ప్రవహిస్తోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# ఇంకేంటి కుళాయిల నెపంతో సీసీ రోడ్డు ధ్వంసం



రావికమతం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్: ఇంటింటి కుళాయిల నెపంతో నిక్షేపంలా ఉన్న సిసి రోడ్లు డ్రైనేజీలు ధ్వంసం చేయడం పట్ల కన్నంపేట తాజా మాజీ ఎంపీటీసీ బంటు శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ గ్రామ శ్రీరామ్ నగర్ కాలనీలో 2018 సంవత్సరంలో ప్రభుత్వనిధులు తో నిర్మించిన సిసి రోడ్లు, డ్రైనేజీలను శుక్రవారం జెసిబి సహాయంతో ధ్వంసం చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిక్షేపంలా ఉన్న సిసి రోడ్డు ధ్వంసం చేయడం పై జెసిబి డ్రైవర్ కాంట్రాక్టర్ ను నిలదీయాగ ఈ గ్రామానికి ఇంటింటికి కులాయి లు వేసే పైప్ లైన్ కు సిసి రోడ్డు తవ్వడం తప్ప వేరే మార్గం లేదనడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన నేపథ్యంలో సిసి రోడ్డు డ్రైనేజీలు ధ్వంసం చేయకుండా పైపులైన్ల ద్వారా ఇంటింటికి కుళాయిలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి పనులను ధ్వంసం చేయాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం పని చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఘనంగా పాస్టర్స్ క్రిస్టమస్ వేడుకలు



అరకులోయ, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్: అరకులోయ లూథరన్ మిషన్ డైరెక్టర్ బి.ఈ. సంజీవ్ కుమార్ నాయకత్వంలో పాస్టర్స్ క్రిస్టమస్ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మండలంలోని మాడగడ పంచాయతీ బెంజిపూర్ గ్రామంలో గల పరిశుద్ధ మేరీ లూథరన్ దేవాలయంలో ఈ వేడుకలను అత్యంత వైభవమేతంగా నిర్వహించారు. అరకులోయ లూథరన్ మిషన్ ఆధ్వర్యంలో శ్రీ వేల్పుల. విజయ్ కుమార్, ఎస్తేరు దంపతులకు పాస్టర్లు, దైవజనులు కలిసి క్రిస్టమస్ కానుకలను అందజేశారు. యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ యువకులు, దైవ సేవకులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. లూథరన్ సంఘం పాస్టర్లు, యువకులు ఏసుక్రీస్తు గీతాలను ఆలపించారు. ఈ వేడుకల్లో భాగంగా ప్రేమ విందు ఏర్పాటు చేశారు.

# తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పొలాలను పరిశీలించిన - ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



బుచ్చయ్యపేట, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్: మండలంలో విజయ రామరాజుపే ట లో తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తు న్న భారీ వర్షానికి కాలవ నీరు ఒక్కసారిగా పొంగి పొలం మీదకు రావడంతో పొలానికి పెద్ద గండి పడింది. ఈ ప్రాంతాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ శుక్రవారం పరిశీ లించారు. అనంతరం రైతులతో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ... ఈ నష్టా న్ని స్థానిక అధికారులతో అంచనా వేయించి తగు న్యాయం చేస్తానని విజయరా మరాజుపేట గ్రామ రైతులకు ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో ఇంకెవరికైనా పంట నష్టం జరుగుంటే నా దృష్టికి తీసుకురావాలని కోరారు. రైతులకు నిత్యం అండగా ఉన్న ఉండే ప్రభుత్వం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలిపారు. త్వరలో ప్రభుత్వం నుంచి సాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎల్లపు విజయ్ కుమార్, గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు మరియు మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యను పరిష్కరించాలి

## టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు



బాడంగి, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాల రైతులు వన్ బి కోసం నెలల తరబడి ఎదురుచూస్తు న్నారని ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ గజరాయని వలస ఎంపీటీసీ మరియు ఏపీ ఏరుకుల సేవా సంఘం జిల్లా అధ్యక్షులు అయిన పాలవలస గౌరు అన్నారు శుక్రవారం ఆయన స్వగ్రామం లక్ష్మీపురం గ్రామపం చాయతీ మధుర గ్రామమైన ఎరుకుల పాకల గ్రామంలో ఆయ న విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలను రైతులను అన్ని వర్గాల వారిని అనేక ఇబ్బందులకు గురి చేయడమే ప్రధాన ఎజెండాగా పనిచేస్తుందని ముఖ్యంగా ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం భూముల రీ సర్వే పేరుతో రిజిస్ట్రేషన్లను నిలిపివేయడంతో దానివలన గతంలో భూములు అమ్మకాలు జరిగిన వాటికి వన్ బీ లు ముటేషన్లు రానందున ప్రజలు తమ సొంత అవసరాల కోసం పెళ్లిళ్లు విద్య వైద్య ఇతర అవసరాల నిమిత్తం తమ తాతలు తల్లితండ్రులు నుంచి వారసత్వముగా వచ్చిన భూమిని తామే అమ్ముకొని అవసరాలు తీర్చుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు అని కావున ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ సమస్యను పరిష్కరించి భూములు రిజిస్ట్రేషన్ విషయంలో, మరియు 1బి లు, ముటేషన్లు విషయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకు ండా చేయాలని ఆయన కోరారు లేదంటే ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎరు కుల సేవా సంఘం సభ్యులు దృష్టికి తీసుకుని వెళ్లి వారితో చర్చించి రైతులందరికీ న్యాయం చేయాలని కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన అన్నారు.

# ఘనంగా వీరాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ



గొలుగొండ, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్: గొలుగొండ మండలం పుత్తడిగైరం పేట గ్రామ ముఖద్వారం వద్ద శ్రీశ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్ట కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఉదయం నుంచి స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వీరాంజనేయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామికి పూజలు నిర్వహించారు

## - ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి మన్యం
## - జిల్లా వైసీపీ అధ్యక్షులు పరీక్షిత్ రాజులను ఆశీర్వదించిన ఆలయ అర్చకులు



గరుగుబిల్లి, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్: తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు పద్మావతి అమ్మవార్లకు మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాం శాసనసభ్యులు పాముల పుష్ప శ్రీవాణి,పార్వతిపురం మన్యం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ మర్రాపు సత్య నారాయణ తో ఎటు దేవస్థా నం కార్యనిర్వాహణాధికారి వి వి సూర్యనారాయ ణలు ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి, పరీక్షిత్ రాజు లకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి, మన్యం జిల్లావై సిపి అధ్యక్షులు పరీక్షిత్ రాజు తో పాటు ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు తదితరు లు ప్రత్యేక పూజలు జరిపారు. పూజా కార్యక్రమాలు అనంత రం ఆలయ ప్రధాన అర్చకులు వివి అప్పలాచార్యులు తీర్థప్ర సాదములను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కలి శెట్టి ఇందుమతి,బొంతాడ మ హేశ్వరరావు(మహేష్),వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీనాయకులు బాణాల సురేష్, దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయు డు,పోలిరాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో సూచనల అందిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్



పెదబయలు, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్: జి మాడుగుల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్ రమేష్ మండలంలోని రుడకోట పోలీస్ ఔట్ పోస్టులో ఆకస్మికంగా తనిఖీ చేశారు. అవుట్ పోస్టులో విధులు నిర్వహిస్తున్న సిఆర్పిఎఫ్ కంపెనీ అసిస్టెంట్ కమాండెడ్ తో అవుట్ పోస్ట్ విధులు పై చర్చించారు అలాగే పోస్ట్ లో ఉన్న సివిల్ సిబ్బందితో విధి నిర్వహణలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి. వారోత్సవాలు నేపథ్యంలో తగ్గు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికిపలు సూచనలు చేశారు. మండలంలో అక్రమంగా రవాణా జరుగుతున్న గంజాయి ప్రధాన కేంద్రాలపై పరిశీలన చేయడం జరిగింది. పెదబయలుపోలీస్ స్టేషన్లో సందర్శించారు సిఆర్పిఎఫ్ ఏపీఎస్పీ స్పెషల్ పార్టీ పోలీసులతో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ రక్షణ విధి నిర్వహణపై పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. సివిల్ పోలీసులు రహదారిపై వెళ్లి వాహనాలు తనిఖీ, ప్రజారక్షణపై వెళ్ళినప్పుడు ప్రజలతో ఎలా వ్యవహరించాలన్న దానిపై సివిల్ పోలీసులకు పలు సూచనలు చేశారు. మండల ప్రజలందరూ పోలీస్ శాఖ వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ గారు కోరారు ఈ కార్యక్రమంలో పెదబయలు ఎస్సై మనోజ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దళితుల సాగు భూములకు సంపూర్ణ హక్కులు?

## - భూమి హక్కు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శంబంగి



రామభద్రపురం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్: బిదళితులు సాగు చేస్తున్న భూములకు సంపూర్ణ హక్కులు కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పేర్కొన్నారు.శుక్రవారం రామభద్రపురం మండలం కేంద్రంలో నిర్వహించిన భూమి హక్కు పత్రాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా ఎలాంటి విలువ లేకుండా ఉన్న షెడ్యూల్డ్ కులాల అక్క చెల్లెమ్మల స్థిరాస్తికి విలువ కల్పిస్తూ సంపూర్ణ హక్కులు కల్పించి ఆస్తి పత్రాలను అందజేసేందుకే జగనన్న దళిత సంపూర్ణ భూ హక్కు పథకానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రతి పేదవాడు ఆర్థికంగా అన్ని విధాలుగా అభివృద్ధి చెంది షెడ్యూల్డ్ కులాల వారు సాగు చేస్తున్న భూమిపై వారికి సర్వహక్కులు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. భూమిలేని నిరుపేదలు స్వతసిద్ధంగా బతికేందుకు ప్రభుత్వ భూమిని అతుకుబడి చేసిన పట్టాలను పంపిణీ చేస్తున్నామన్నారు. అనంతరం రామభద్రపురం మండల పరిధిలోగల లబ్ధిదారులకు భూమి పట్టాలు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆదిమూలం సాయిశ్రీ,జడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, వైస్ ఎంపీపీ బెల్లాన ప్రసాద్, వైస్ ఎంపీపీ ప్రతినిధి పెంకి శేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మమ్ నాయుడు, ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి: బిజెపి



మాకవరపాలెం, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్: తుపాన్ కారణంగా నష్టపోయిన వరి పంట రైతులను ఆదుకోవాలని మాకవరపాలెం బీజేపీ మండల అధ్యక్షుడు మర్రి నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిగల్ల రాంబాబు తెలిపారు. శుక్రవారం మాకవరపాలెం, తామరం గ్రామాల్లో నీటమునిగిన వరి పొలాలను పరిశీలించారు. తక్షణమే పంట నష్టం వివరాలను సేకరించి నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రలో ఉత్సాహంగా పాల్గొనాలి

## - కిట్లును పంపిణీ చేసిన ఎంపీడీవో పైడితల్లి
## - క్రికెట్, వాలీబాల్, బాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ క్రీడల్లో పోటీలు



గరుగుబిల్లి, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం క్రీడ లను ప్రోత్సహించే లక్ష్యంతో చేపట్టిన మెగా క్రీడోత్సవం ఆడుదాం ఆంధ్రలో క్రీడాభిమానులు పెద్దఎత్తున పాల్గొనా లని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి పిలుపు నిచ్చారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు సంబంధించిన కిట్లును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పైడితల్లి మాట్లాడారు. ఈక్రీడా పోటీల్లో పాల్గొనే వారికోసం రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మండలంలోని అన్ని సచివాలయాల్లో ప్రారంభమైం దని, ఆయా సచివాలయాలకు వెళ్లి తమ పేర్లు నమోదు చేయించు కోవాలని కోరారు. డిసెంబరు 15 నుంచి 44 రోజుల పాటు ఐదుదశల్లో ఈ పోటీలు జరుగుతాయని వెల్లడించారు. గ్రామస్థాయిల్లో, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పోటీలు జరుగుతాయన్నారు. మహి ళలు, పురుషుల విభాగాల్లో ఐదు క్రీడాంశాల్లో పోటీలు జరుగుతాయన్నారు. 15 ఏళ్లకు పైబడి వయస్సు కలిగిన వారు ఎవరైనా యీపోటీల్లో పాల్గొన వచ్చని, పోటీల్లో పాల్గొనదల చిన వారంతా తప్పనిసరిగా సచివాలయాల్లో తమపేర్లు నమోదు చేసుకోవలసి వుంటుందన్నారు. కబడ్డీ, ఖోఖో, క్రికెట్, బాడ్మింటన్,వాలీబాల్ క్రీడాంశాల్లో పోటీలు జరుగుతా య న్నారు. వ్యాయామ ఉపా ధ్యాయుల ఆధ్వ ర్యంలో పోటీ లు నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. అన్ని గ్రామా ల నుండి క్రీడాకారులు ఈ క్రీడో త్సవాల్లో పాల్గొనేందుకు గాను ఓలంటీర్ల ద్వారా అన్ని గ్రామా ల్లో, ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో పాల్గొనేలా ప్రచారం నిర్వహిస్తు న్నట్టు చెప్పారు. పోటీల్లో తొలి ఐదు రోజులు గ్రామ స్థాయిలో, 12 రోజులు మండల స్థాయిలో, తర్వాత ఐదురో జులు నియో జకవర్గ స్థాయిలో ఈపోటీలు జరుగుతాయన్నారు. ఈ కార్య క్రమంలోఎల్ గోపాలరా వు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది బలివాడ రవి రామ్ ప్రసాద్, ఎన్ కులశేఖర్, పంచాయతీ కార్యదర్శులు ద్వారపు రెడ్డి జగదీష్ ,డి దిలీప్ కుమా ర్,పూడి మన్మ ధరావు, గుండ్రె డ్డి కృష్ణప్రసాద్, అలజంగి శ్రీకాంత్, రామిశెట్టి నిర్మల పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా తయారీపై అన్ని పార్టీల నాయకుల సంతృప్తి



మునగపాక, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్: వాడ్రాపల్లి సచివాలయం పరిధిలోని 160,161 పోలింగ్ బూత్ లపరిధిలో ఓటర్ల జాబితా సవరణలు, చేర్పులు, మార్పులు, తొలగింపు కార్యక్రమాలు సక్రమంగా జరిగాయని సర్పంచి కాండ్రేగుల నూకరాజు అభిప్రాయపడ్డారు. ఓటర్ జాబితా తయారీలో ఇంటింటి సర్వే పూర్తిగా చేసిన తర్వాత పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం అఖిలపక్ష పార్టీలతో కలిసి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఓటర్లు జాబితా తయారిపై టీడీపీకి చెందిన మల్ల వరహా నర్సింగ రావు, మల్ల శేషుబాబు, వైసీపీకి చెందిన పి రామ జోగి నాయుడు, కన్ను నాయుడు తదితరులు మాట్లాడుతూ ఓటరు జాబితా తయారీలో బి ఎల్ ఓ లు ఇంటింటికి తిరిగి అభిప్రాయ సేకరణ చేసి సంతృప్తికరంగా జాబితా తయారు చేశారని అభిప్రాయపడ్డారు.

# పీపీ అగ్రహారంలో "వై నీడ్ ఏపీ జగన్" కార్యక్రమంలో పాల్గొన్న - ఎమ్మెల్యే ధర్మశ్రీ



బుచ్చయ్యపేట, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్: మండలంలో పి పి అగ్రహారం గ్రామంలో వై నీడ్ ఏపీ జగన్ కార్యక్రమం శుక్రవారం గ్రామ సర్పంచ్ ఇందల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక మండల ప్రజా ప్రతినిధులు, వైసిపి పార్టీ ప్రతినిధులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో గత నాలుగున్నర సంవత్సరాల నుంచి జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే పి పి అగ్రహారం గ్రామంలో ఈ నాలుగున్నర సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇందల కోటేశ్వరరావు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరి దేవి నాగరాజు, జడ్పిటిసి దొండా రాంబాబు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాగా కొండబాబు, మండల అధికారులు, మండలంలో ఉన్న పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో స్థానిక నాయకులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చేతుల మీదగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ... భారతదేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా మన ఆంధ్రప్రదేశ్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలిపారు. అలాగే ఎన్నో సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి పనులు చేసిన వైయస్ జగన్మోహన్ రెడ్డికి మళ్లీ 2024లో ముఖ్యమంత్రిని చేసుకునే బాధ్యత మనందరికీ ఉందని గ్రామ ప్రజలకు తెలిపారు.

## ఎంపీడీవో కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం



**బాడంగి, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** మండలస్థాయి వ్యవసాయ సలహామండలి సమావేశం శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం నందు చైర్మన్ బొమ్మినాయని అప్పల నాయుడు అధ్యక్షతన మండల వ్యవసాయధికారి కే. శిరీష ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారురైతులు తుఫాన్ అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు ప్రస్తుతం విత్తనాలు కావాల్సిన ఆర్ బి కే వారీగా తీసుకోవడం జరిగిందన్నారు ఆర్ బి కే లలో ధాన్యం కొనుగోలుకి సన్నద్ధం గా ఉండాలని సిబ్బందికి సూచించారు ఈకార్యక్రమం లో వ్యవసాయ సలహామండలి సభ్యులు, జడ్పిటిసి పెద్దింటి రామారావు, ఏ ఈ ఓ పుష్పలత, గిరిజకుమారి, ఆర్ బి కే సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సొంత నిధులతో రోడ్లకు మరమ్మతు పనులు



**బొబ్బిలి, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** తెర్లాం మెయిన్ రోడ్ గొల్లపల్లి ఊరు చివరన రోడ్ మరమ్మత్తుల పనులను తమ సొంత నిధులతో చేపట్టిన స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు సోదరులు శంబంగి వేణు గోపాల్ నాయుడు దగ్గరుండి మరి పనులను వీక్షించడం జరిగింది. నిన్న జరిగిన సంఘటనకు ట్రాఫిక్ ఇబ్బంది కలిగిందని మరియు బస్సుల్లో ప్రయాణం చేసే విద్యార్థులు, ప్రయాణికులు చాలా ఇబ్బంది పడ్డారని తెలుసుకొని వెను వెంటనే శుక్రవారం తమ సొంత నిధులతో రోడ్డు మరమత్తుల పనులను చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ రావు , కో ఆప్షన్ సభ్యులు తెర్లి సత్య రావు గొల్లపల్లి వైసిపి నాయకులు సచివాలయం కన్వీనర్ మండల జనార్ధన రావు, దమ్మ అప్పారావు(అప్పచ్చీ), తుట్ట తిరపతి, దుప్పలపూడి అప్పారావు, కుర్మరావు మరియు గొల్లపల్లి వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలనలో పారదర్శకత అవసరం

### ఎంపీడీవో రాధిక వెల్లడి




**పూసపాటిరేగ, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో ఉన్నవారికి నాణ్యమైన సేవలను అందించాలన్న ఉద్దేశంతోనే పల్లెల్లో గ్రామ సచివాలయలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ వ్యవస్థ ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలని ఎంపీడీవో రాధిక అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయాల్లో పనిచేస్తున్న పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు ఒకరోజు కార్యక్రమం ఎంపీడీవో మంతెన రాధిక అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సచివాలయాల వ్యవస్థ ఏర్పాటు చేశాక గ్రామాల్లో ఉన్న ప్రజలకు ఉద్యోగ సిబ్బంది అందుబాటులో ఉంటూ వారికి పూర్తిస్థాయిలో సేవలను అందించే విధంగా ఉద్యోగ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా ప్రాధాన్యం ఇచ్చే విధంగా ప్రజా ప్రతినిధులతో కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జే సి ఎస్ మండల కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, మండల పంచాయతీ విస్తరణ అధికారి డి శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా శిక్షణ ఇస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని స్థానిక శాసన సభ్యులు శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం బొబ్బిలి పట్టణంలో గల విధ్వాన్ డిగ్రీ కాలేజీలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ యువత చదువుతున్న సమయంలోనే ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుచుకునేందుకు విషయ అవగాహనతో పాటు సాంకేతిక పరిజ్ఞానం పట్ల మక్కువ కలిగి ఉండాలని సూచించారు. ఉపాధి అంటే కేవలం ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే కాదని, వీటికి ధీటుగా పలు కార్పొరేట్ సంస్థలు అత్యధిక వేతనాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఉద్యోగాల్లో చేరే నాటికి చేసే పని పట్ల అవగాహన కలిగి ఉంటే మెరుగైన వేతనాలు లభిస్తాయని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టిందన్నారు. సాంప్రదాయ డిగ్రీలతో పాటు, సాంకేతిక కోర్సుల్లో డిగ్రీలు పూర్తి చేసుకున్న,పలువురికి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా,పలు రంగాల్లో ఉద్యోగ సాధన దిశగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు దోహదపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గోవిందరావు, కళాశాల కరస్పాండెంట్ శంబంగి శ్రీకాంత్, ప్రిన్సిపాల్ నల్ల శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష తులసీ దళంతో ప్రత్యేక పూజలు



**బొబ్బిలి, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కు వీధిలో ఉన్న శ్రీ వెంకటేశ్వర దేవాలయం లో శుక్రవారం ఘనంగా లక్ష తులసీ దళం తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు బహుళ ఏకాదశి సందర్భంగా బొబ్బిలి. కంచర వీధి లో వేంచేసి ఉన్నటువంటి. శ్రీ భూనీలా సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం 09.30 గంటలకు లక్ష తులసి లతో స్వామి వారికీ అర్చన జరిగింది. కార్తీక దీపం సందర్భంగా మహిళలు తెల్లవారుజామున ఆలయానికి చేరుకుని ఈ పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## రుక్మిణి గూడ సమస్యలు పరిష్కరిస్తా

### - పీఓ కల్పనా కుమారి



**సీతంపేట, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** సీతంపేట మండలంలోని రుక్మిణిగూడ గ్రామాన్ని పీవో పరిశీలించారు. ఈ సంధర్భంగా గ్రామస్థులతో మాట్లాడి, గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి వీడీవీకే కేంద్రాన్ని మంజూరు చేస్తామని అన్నారు. అదే విధంగా రోడ్డు, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి రహిత పాలన జగన్ తోనే సాధ్యం

### ఎంపీపీ ప్రతినిధి శ్రీనివాసరావు వెల్లడి



**పూసపాటిరేగ, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** ఎటువంటి దళారితను గాని, మధ్యవర్తిత్వం లేకుండా ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు నేరుగా లబ్ధిదారులకు చేరుతున్నాయి అంటే అది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వల్లే సాధ్యమవుతుందని ఎంపీపీ ప్రతినిధి మహంతి శ్రీనివాసరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం మండలంలోని వెల్దురు సచివాలయం పరిధిలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఎంపీడీవో రాధికతో కలిసి ఎంపీపీ ప్రతినిధి శ్రీనివాసరావు సచివాలయం పరిధిలో ఉన్న లబ్ధిదారులకు అందించిన నిధుల లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ గత తెదేపా ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా అవినీతి అక్రమాలు చోటుచేసుకునేవని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చేక మాత్రం ఎటువంటి అవినీతి అక్రమాలు జరగకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకే చేరే విధంగా చర్యలు తీసుకోవడం ద్వారా లబ్ధిదారులు అందరికీ న్యాయం జరిగినట్లు అయిందని అన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలను అందిస్తున్న జగన్మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో కూడా ముఖ్యమంత్రిగా కొనసాగితేనే రాష్ట్రం పురోగతి చెందుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు అప్పలసూరి రెడ్డి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సచివాలయం ఉద్యోగులకు ప్రవర్తనా నియమాలు పై శిక్షణ

### - ఎంపిడిఓ గీతాంజలి



**సీతంపేట, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** ఏపిఎస్ఐఆర్ డి ఆదేశాలు సచివాలయం 8 మంది మరియు వాలంటీర్లు టీమ్ వర్క్, ఫంక్షనల్ అసిస్టెంట్ల పరస్పర ఆధారపడటం, హృదయపూర్వక ధ్యానం, ప్రవర్తనా నియమాలు, సెలవు నియమాలు జరుగుతాయిపైన శిక్షణ ఇవ్వడంమన మండలం లో వై టి సి సీతంపేట సమావేశం క్లాసురూమ్స్ ట్రైనింగ్ కండక్ట్ చేయడం జరిగింది .ఈ నెల 7వ తేదీ నుండి 13వ తేదీ వరకు ట్రైనింగ్ జరుగుతున్నాయి. అప్సర్డ్ 6 అసిస్టెంట్ కమిషనర్ కృష్ణమోహన్ గారు, ఇటీసీ ఫ్యాకల్టీ ప్రసాద్ గారు పర్యవేక్షిస్తున్నారు. మండల్ లెవెల్ నోడల్ ఆఫీసర్ ఎంపిడిఓగీతాంజలి ఈఓపి అర్ డి సత్యం గారు ఈ ట్రైనింగ్స్ నిర్వహిస్తున్నారు.

## మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా శిక్షణ ఇస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని స్థానిక శాసన సభ్యులు శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం బొబ్బిలి పట్టణంలో గల విధ్వాన్ డిగ్రీ కాలేజీలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ యువత చదువుతున్న సమయంలోనే ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుచుకునేందుకు విషయ అవగాహనతో పాటు సాంకేతిక పరిజ్ఞానం పట్ల మక్కువ కలిగి ఉండాలని సూచించారు. ఉపాధి అంటే కేవలం ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే కాదని, వీటికి ధీటుగా పలు కార్పొరేట్ సంస్థలు అత్యధిక వేతనాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఉద్యోగాల్లో చేరే నాటికి చేసే పని పట్ల అవగాహన కలిగి ఉంటే మెరుగైన వేతనాలు లభిస్తాయని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టిందన్నారు. సాంప్రదాయ డిగ్రీలతో పాటు, సాంకేతిక కోర్సుల్లో డిగ్రీలు పూర్తి చేసుకున్న,పలువురికి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా,పలు రంగాల్లో ఉద్యోగ సాధన దిశగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు దోహదపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గోవిందరావు, కళాశాల కరస్పాండెంట్ శంబంగి శ్రీకాంత్, ప్రిన్సిపాల్ నల్ల శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

## వ్రతాలలో పాల్గొన్న వందలాది మంది భక్తులు



**పూసపాటిరేగ, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** మండలంలోని కుమిలి పురాతన ద్వాదశ దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ సత్యనారాయణ స్వామి సమేత రమాదేవిల ఆలయ సన్నిధిలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రతి ఏటా కార్తీక మాస బహుళ ఏకాదశి పర్వదినాన ఆల య సన్నిధిలో సత్యనారాయణ వ్రతాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా తాజాగా నిర్వహించిన సత్యనారాయణ వ్రతాలకు ఆలయ కార్య నిర్వహణ అధికారి లక్ష్మీ బుద్ధ గణేష్ ఆదేశాల మేరకు ఆలయ సిబ్బంది వ్రతాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయడంతో వ్రతాల నిర్వహణ ఆలయ ప్రధాన అర్చకులు కొమ్మపల్లి కామేష్ శర్మ ఆధ్వర్యంలో జరిగాయి. ముందుగా కలస పూజతో ప్రారంభమైన ఈ వ్రతాలు గణపతి పూజతో ప్రారంభమై అష్టోత్తర శతనామావళి, కుంకుమ పూజలతో పాటు సత్యనారాయణ స్వామి వ్రత మహత్య కథను అర్చకులు కామేష్ శర్మ చదివి వినిపించారు. వచ్చిన భక్తులకు ఆలియా సిబ్బంది ఉచిత పూజా సామాగ్రిని అందించగా, ఈ సేవా కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు కూడా పాల్గొన్నారు. ఈ వ్రతాల్లో పాల్గొన్న వారికి అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఆలయ సిబ్బంది ఏర్పాటు చేశారు.

## ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంను ప్రారంభించిన బొబ్బిలి మండల ఎంపీపీ

### సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరించిన ఎంపీపీ లక్ష్మీ



**బొబ్బిలి, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మండలం పక్కి గ్రామ సచివాలయ పరిధిలో వైఎస్సార్ పార్టీ జెండాను బొబ్బిలి మండల ఎంపీపీ శ్రీ శంబంగి లక్ష్మి ఆవిష్కరించి ఆంధ్ర ప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంను శుక్రవారం ప్రారంభించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందజేస్తూ,రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పరిపాలనకి దిక్సూచిగా మారారని బొబ్బిలి మండల ఎంపీపీ శ్రీ శంబంగి లక్ష్మి గారు పేర్కొన్నారు. గ్రామ సచివాలయ పరిధిలో ప్రజలకు జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో పొందిన సంక్షేమ పథకాలు లబ్ధిని వివరించే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి రహిత పాలనను తీసుకువచ్చేందుకు సచివాలయ,వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టారని ప్రస్తుతం సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని తెలిపారు. కులమత బేధాలు లేకుండా పార్టీలకతీతంగా రాష్ట్రంలో ప్రజలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు పంపిణీ చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి గారికి దక్కుతుందని అన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కావాలంటే 2024లో మళ్లీ సీఎం జగనే ముఖ్యమంత్రి కావాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉత్తరవిల్లి అప్పల నాయుడు, బొబ్బిలి మండల జెసి ఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర రావు,గ్రామ సర్పంచ్ గంట పైడి రాజు, గ్రామ ఉప-సర్పంచ్ అల్లు రామూర్తి నాయుడు,వార్డ్ మెంబర్లు,గృహ సారథులు,కన్వీనర్లు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గిరిజనులకు అవగాహన




కొత్తూరు డిశంబర్ 08(మేజర్ న్యూస్ ) కొత్తూరు మండలం గొట్టిపల్లి పంచాయితీ, తదితర గిరిజన గ్రామాల్లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆరోగ్యం పై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సభ్యులు సత్యన్నారాయణ చిన్మాయరావు గిరిజనుల ఆహారపు అలవాట్లు, వారు తీసుకోవాల్సిన పోషకాహారం, భోజనం ముందు చేతులు శుభ్రత దోమలు భారీనుండి రక్షించు కోవాల్సిన చర్యలు గూర్చి గిరిజనులకు వివరించారు. రెడ్ క్రాస్ కొత్తూరు ఉప శాఖ ఆధ్వర్యంలో కొత్త గూడ, కుత్తిమానుగూడ ,చోలిపి, కాకర గూడ, గ్రామాల ప్రజలకు దోమ తెరలు, హైజిన్ కిట్లు ,పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు గిరిజనుల ఆరోగ్య పరిస్థితి మెరుగు పర్చుడానికి జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు ఈ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారన్నారు. ఈ కార్యక్రమంలో లో 28 కుటుంబాల వారికి ఈ కిట్లు పంపిణీ చేశారు. రెడ్ క్రాస్ సభ్యులు పొగిరి రవి, బి చిన్మయరావు , కే సత్యన్నారాయణ , జి పవన్ కుమార్, యతీరాజు, గిరిజన పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### - బొబ్బిలి నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ బేబి నాయన



**బాడంగి, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** మండలంలోని రైతులు తుఫాన్ ప్రభావంతో వరి పంట నీట మునిగి తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన వరి పంటలు ను అంచనా వేసి నష్టపోయినవరి పంట రైతులను ఆర్థికంగా అన్ని విధాల ఆదుకోవాలని బొబ్బిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బేబీ నాయనా అన్నారు శుక్రవారం ఆయన మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మీంనాయుడుతో కలిసి మండలం లోని మల్లంపేట హరిజన పాల్తేరు గ్రామాల్లో నీట మునిగిన వరి పంట పొలాల్లోకి వెళ్లి నష్టపోయినా వరి పంటను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిచాంగ్ తుఫాను కారణంగా వరి పంట మడులలో నిలిచిపోయిన నీటి వలన మడులలో ఉన్న వరి పంట మొత్తం తడిసిపోయి పాడైపోవడం జరిగిందని రైతులు వరి దెబ్బలు వేసుకున్నారు పర్వాలేదు అని ప్రభుత్వం భావించకూడదని తుఫాన్ ప్రభావం వలన నీరు వరి దిబ్బల లోకి వెళ్లిపోయిందని దీంతో వరి పంట పూర్తిగా తడిచి పాడైపోయిందని కావున ప్రభుత్వం వారు ఈ విషయాన్ని గమనించి ఈ విధంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం గుర్తించి వారికి వెంటనే తగిన నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్టు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వారితో పాటు బాడంగి మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు తెంటు రవిబాబు వైస్ ఎంపీపీ టు సింగిరెడ్డి భాస్కరరావు మాజీ ఎంపీపీ బి త్రినాధ రావు మండలంలో గల పలు గ్రామాల టిడిపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో సిలబస్ పూర్తి చేయండి

### ఉపాధ్యాయలకు పీఓ కల్పనా కుమారి



**సీతంపేట, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** సీతంపేట మండలంలోని మల్లి గురుకుల పాఠశాలను ఐటిడిఎ పీవో కల్పనకుమారి శుక్రవారం పరిశీలించారు. ఈ సంధర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. బాగా చదవాలని విద్యార్థులకు సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి వారి సామర్థ్యాన్ని తెలుసుకొన్నారు. అదే విధంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ సకాలంలో సిలబస్ పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వాసుదేవరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### లేదంటే అపరాధ రుసుం వసూలు బీ మున్సిపల్ కమిషనర్



**బొబ్బిలి, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొవాలి లేదంటే అపరాధ రుసుం వసూలు చేస్తామని మున్సిపల్ కమిషనర్ ఎస్ శ్రీనివాసరావు హెచ్చరించారు. ఈ మేరకు ఆయన పట్టణంలోని పలు వార్డలను శుక్రవారం పర్యవేక్షించారు. అనంతరం కమిషనర్ శ్రీ ఎస్. శ్రీనివాసరావు క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు, రూట్ సూపర్వైజర్లు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో రాజా కాలేజీ రోడ్డు, బళ్ల వీధి, స్టేట్ బ్యాంక్ జంక్షన్ గాంధీ బొమ్మ మరియు వెలమ వారి వీది ఏరియాలలో విస్తృత స్థాయి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ల పైన ఉన్న చెత్తలను తొలగించాలని వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ వారికి ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం డ్రైన్ క్లీనింగ్ జరగాలని తెలియజేశారు. రోడ్ల పైన బహిరంగంగా చెత్తలు వేస్తుండడంతో ఆగ్రహించి సంస్థానం ఉన్నత పాఠశాల వద్ద గల కూరగాయల షాపు యజమానికి చెత్తలను రోడ్ల పైన వేస్తున్నందుకు మందలించారు. స్టేట్ బ్యాంకు వద్ద ఉన్న మెకానిక్ షెడ్ ఓనర్ కు వేస్ట్ ఆయిల్ మరియు వాడేసిన గుడ్డలను కాలువలలో వేస్తున్నట్టుగా గుర్తించి 2000/- రూపాయల జరిమానా విధించారు. బల్ల వీధిలో ఉన్న ఖాళీ స్థలంలో పేరుకుపోయి ఉన్న చెత్తను తొలగించాల్సిందిగా ఆ ఖాళీ స్థలం యజమానికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. మై హోమ్ అపార్ట్మెంట్ వారు వేస్ట్ వాటర్ ను రోడ్డుపై విడిచి పెడుతున్నందుకు 2000/- జరిమానా విధించారు. గాంధీ బొమ్మ వద్ద ఉన్న చెప్పుల షాప్ యజమానికి మరియు కంప్యూటర్స్ స్పేర్ పార్ట్స్ విక్రయించే షాపు యజమానికి ఒక్కొక్కరికి 2000/- రూపాయలు చొప్పున జరిమానా విధించారు. రోడ్ల పైన, కాలువలలో చెత్తలు వేస్తే ఉపేక్షించేది లేదని తీవ్రంగా హెచ్చరించారు.

## క్రీడా పటిమ పెంచేందుకే స్పోర్ట్స్ కిట్ అందజేత



**పూసపాటిరేగ, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థికి చదువుతోపాటు క్రీడల్లో రాణించడం కూడా ఎంతో అవసరం ఉందని జే సి ఎస్ మండల కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వము నుంచి వచ్చిన క్రీడా సామాగ్రిని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాధిక ఈవోపీఆర్డి శ్రీనివాస్ లతో కలిసి ప్రతినిధి శ్రీనివాసరావు సచివాల పంచాయతీ కార్యదర్శులకు శుక్రవారం అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు గతంలో పాఠశాలకు క్రీడా సామాగ్రి పరికరాలు ఉండేవి కాదని ఫలితంగా క్రీడల పట్ల ఆసక్తి ఉండేది కాదని అన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక పాఠశాలలను అభివృద్ధి చేయడమే కాకుండా ఆంగ్ల విద్య ద్వారా ప్రభుత్వ పాఠశాలను ప్రైవేటు పాఠశాలకు దీటుగా తీర్చిదిద్దడంతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ క్రీడా సామాగ్రి ద్వారా సచివాలయం పరిధిలో మూడు రోజులు పాటు క్రీడా పోటీలను నిర్వహించడం, తర్వాత మండల స్థాయిలో పెట్టెక నియోజకవర్గం స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేయడం జరుగుతుందని ఎంపీడీవో రాధిక తెలిపారు.

